మనం
కడప | అన్నమయ్య

## తిరుమల లడ్డు వివాదంలో వైసీపీ దుష్ప్రచారంలో నిజం లేదు







# ఆదాయ వనరుగా 'చెత్త'

- -స్వచ్ఛాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఇళ్ల ముంగిటకే స్వచ్ఛ రథాలు
- -పొడి చెత్తకు విలువ కట్టి 20 రకాల నిత్యావసర వస్తువులు ఇస్తున్నాం
- - తడి చెత్తతో సేంద్రీయ ఎరువుల తయారీ- చెత్త కేంద్రాలతో పంచాయతీలకు ఆదాయం
- -చెత్త తో సంపద సృష్టించిన ఘనత సీఎం చంద్రబాబుదే - జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

కడప, ఫిబ్రవరి 07( మనం న్యూస్ ): తమ ప్రభుత్వం చెత్త ద్వారా సంపద సృష్టించి ప్రజలకు ఆదాయం మార్గం చూపించామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి వైఎస్ఆర్ కడప జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా చెన్నూరు మండల కేంద్రంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. చెన్నూరులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యంతో ఏపీని పరిశుభ్రంగా ఉంచాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమన్నారు. దేశం లోనే ఏపీని అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. 2014-19లోనే ఏపీలో ప్రతి గ్రామంలోనూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారన్నారు ..2024 లో అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెత్త నుండి సంపద ను సృష్టించే చర్యల్లో భాగంగా మూలనపడిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చారన్నారు. గ్రీన్ అంబాసిడర్ల చేత ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారు. తడి చెత్తతో సేంద్రీయ ఎరువులు సేకరించి, రైతులకు విక్రయిస్తూ పంచాయతీలకు ఆదాయం మార్గం చూపారు. పొడి చెత్తను సైతం రీ సైక్లింగ్ చేస్తూ ఆదాయ వనరుగా మార్చారు. గ్రామాల్లో ఇంటింటి నుంచి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పాత పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వంటి పొడి చెత్త సేకరణకు స్వచ్ఛ రథాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు . ఈ రథాల ద్వారా పొడి చెత్తను కేజీల రూపంలో తీసుకుని, వాటికి విలువ కట్టి, 20 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. కేజీ ప్లాస్టిక్ విలువను రూ.20లుగా నిర్ణయించామన్నారు. ఇళ్లలో పనికిరాని పొడి చెత్తకు విలువ కట్టి నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామన్నారు. చెత్తకు కూడా విలువ కట్టి, ఆదాయ వనరుగా మార్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. అంతకుముందు స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణా చైతన్యరెడ్డి నడపగా, మంత్రి సవిత పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సేకరించిన చెత్తకు మంత్రి సవిత నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం చెన్నూరు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో కలియ తిరిగారు. అక్కడ సేంద్రీయ ఎరువు తయారీ విధానాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఆవరణలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణా చైతన్య రెడ్డితో కలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## సంగం వాండ్ల పల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం


పాల్గొన్న కుటుంబ సాధికార సారథులు

పార్టీ పటిష్టత, పల్లెల వారిగా సమస్యల పరిష్కారం పై చర్చ

చరవాణి ద్వారా టిడిపి శ్రేణులతో మాట్లాడిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

సమస్యల పరిష్కారం పై భరోసా

ఉత్సాహంగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు




వీరబల్లి మనం న్యూస్ ఫిబ్రవరి 7, కడప జిల్లా

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మండలం లోని సంఘం వాండ్లపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమావేశాన్ని శనివారం రాగిమానుదిన్నెపల్లె లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కుటుంబ సాధికార సారథులతోపాటు వివిధ కమిటీలకు సంబంధించిన కార్యవర్గం సభ్యులు, బూత్ కన్వీనర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి , సర్పంచ్ రామాంజనేయులు. , గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. టిడిపి పార్టీ పటిష్టత తో పాటు ,పల్లెల వారిగా కార్యకర్తలు తెలియజేసిన సమస్యల పరిష్కారం పై మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు చర్చించడం జరిగింది. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు చరవాణి ద్వారా తెలుగు దేశం కుటుంబ సభ్యుల తో మాట్లాడుతూ పల్లెల వారిగా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని కార్యకర్తలకు భరోసా నింపారు. కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు పార్టీ కోసం ఏ విధంగా పని చేయాలి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసి ఎలా అందించాలో ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ టి.వెంకట రమణ, సీనియర్ నాయకులు గాలి నాగభూషణ, వెంకట్రామ రాజు, వి.నరసింహులు, శంకరయ్య, రామోహన, మోడెమ్ నరసింహులు, జోక లక్ష్మణ్, ఎం.నరసింహులు, సుబ్బయ్య, పురుం రవీంద్ర, రెడ్డి గోపాల్,రామాంజినేయులు , కె నాగరాజ, శ్రీనివాసులు, భాష, వెంకట శివయ్య, యువకులు పలువురు తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ





రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 7, అన్నమయ్య జిల్లా.

శ్రీ సత్యసాయి జిల్లా నంబుల పూలకుంట మండలం గూటిబైలు గ్రామంలో వెలసిన జగత్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, స్థానిక ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ , కైవార్యం ఐతీ మీా జయరాం , అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్ ,హాజరయ్యారు. బలిజ సంఘం నాయకులతో కలిసి వారు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప పాలకుడు శ్రీ కృష్ణదేవరాయలని, ఆయన విగ్రహాన్ని ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలో ఆవిష్కరించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. రాయలవారి హయాంలో కళలు, సాహిత్యం మరియు ధర్మం వర్ధిల్లాయని, అదే బాటలో మనమందరం పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు, బలిజ సంఘం ముఖ్య నాయకులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలు ప్రశాంతంగా ఉండేలా పోలీసు పని తీరు ఉండాలి



**- తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**

పెనగలూరు(ఫిబ్రవరి 07),మనం న్యూస్:గ్రామాలు ప్రశాంతంగా ఉండేలా పోలీసుల పని తీరు ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు. శనివారం పెనగలూరు మండల పోలీస్ స్టేషన్ కు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, డిఎస్పీ శ్రీనివాస రావు, రైల్వే కోడూరు రూరల్ సిఐ శ్రీనివాసులు వచ్చారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని పరిశీలించారు. క్రైం రికార్డు ఎలా ఉందో అడిగి తెలుసు కున్నారు. సిబ్బందికి పలు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరలో పెనగలూరు రూరల్ పోలీస్ స్టేషన్ గా పుల్లంపేట ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రఘు రాం, ఓబులవారి పల్లి ఎస్సై మహేష్ నాయుడు, ఎస్సై రాముడు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుటకు ఉపాధ్యాయులు ముందస్తుగా సన్నద్ధం కావాలి



పెనగలూరు(ఫిబ్రవరి 07), మనం న్యూస్:ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం అన్న నినాదంతో రూపొందించిన గోడ పత్రికను యుటియఫ్ వారు ఆవిష్కరణ చేసారు. శనివారం పెనగలూరు మండల విద్యాశాఖ అధికారులు యం. గిరి వరదయ్య, టి. నాగ సుబ్బరాయుడు మాట్లాడుతూ మన ఊరి బడిని కాపాడుకుంటేనే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందుతుందని, లేకపోతే పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఇప్పటినుంచే గ్రామాల్లో పర్యటించి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాల లోనే చేర్పించమని కోరాలని, వారి విద్య పట్ల భరోసా కల్పించి ఊరి బడి పట్ల ఆకర్షితులయ్యేలా ఒప్పించాలని సూచించారు. పిల్లల చేరికలలో,ఊరి బడిని కాపాడుకోవడం లో గ్రామంలోని పెద్దలను,యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వ బడులు కేవలం విద్యనే కాకుండా సంస్కారాన్ని, జ్ఞానాన్ని, నైతిక విలువలను అందిస్తాయని ప్రస్తుతం పోటీ ప్రపంచంలో రాణించాలంటే ప్రభుత్వ బడులు అందించే విద్య, మానసిక స్థైర్యం, మానవతా విలువలు ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ఊరి బడిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని, నిరంతర పర్యవేక్షణతో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు అన్ని రకాల పోటీ పరీక్షలలో నెగ్గిన ఉపాధ్యాయులు పోటీపడి విద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల విద్యాసామాగ్రిని ఉచితంగా అందజేయడంతో పాటు, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజన సదుపాయం, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన ఐ.ఎఫ్.పి ప్యానెల్ బోర్డులు, ఎల్ఈడి టీవీల సహాయంతో విద్యాబోధన సాగుతున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు బి. హరి ప్రసాద్, మండల అధ్యక్షులు పి. శ్రీనివాస్ కుమార్, సహాధ్యక్షురాలు జి. వాణి, ట్రెజరర్ యస్. నజీమ్,ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. సురేంద్ర, మహిళా కమిటీ కన్వీనర్ డి. పద్మశ్రీ, కేజీబీవి ప్రిన్సిపల్ సుచరిత, వెంకటేశ్వర్లు, కిషోర్, గిరి,రామ క్రిష్ణయ్య,రాజేశ్వరమ్మ, సుజాత, ఉమాదేవి, మురళి క్రిష్ణ, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి

పెనగలూరు(ఫిబ్రవరి 07), మనంన్యూస్:పెనగలూరు మండల పర్యటన లో ఉన్న తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారా యణ రెడ్డి, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలానికి తొలి సారి విచ్చేసిన ఎస్పీ ని కలిసి పూల బుకేను అందించారు.






## పార్టీ బలోపేతం కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి:నారా లోకేష్

సిద్ధవటం ఫిబ్రవరి 07(మనం న్యూస్)


ప్రతి ఎన్నికల్లో ఘన విజయం సాధించాలంటే, అలాగే ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించాలంటే బూత్ స్థాయి బలోపేతమే పునాది అని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. విజయవాడలోని టీడీపీ సెంట్రల్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం సందర్భంగా, పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత పటిష్టంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ శిక్షణలో నిర్మాణాత్మక చేరికలు, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రముఖులను కలవడం, క్రమశిక్షణ కలిగిన కేడర్ నిర్వహణ, క్రమబద్ధీకరణ ఓటర్లను గుర్తించి మ్యాపింగ్ చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రత్యేకంగా బూత్ అధ్యక్షులు, కుటుంబ సాధికార సాధకుల బాధ్యత మరియు జవాబుదారితనంపై నాయకులు దృష్టి సారించారు. ప్రతి బూత్‌లో ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచుకోవాలని సూచించారు. ఇక ప్రస్తుతం బలహీనంగా ఉన్న బూత్‌లను గుర్తించి, 90 రోజుల వ్యవధిలో చురుకుగా పని చేసి ఎన్నికల సమయానికి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సిద్ధవటం ఫిబ్రవరి 07 (మనం న్యూస్) : సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సిద్దవటం మండలం మాధవరం1 గ్రామానికి చెందిన గోశిపాతల హరి కుమారి కి రూ.2,39,592/- చెక్కును కడప పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్ప గారి శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లొ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి పాల్గొని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తునఓ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో తక్షణ సహాయాన్ని అందిస్తోంది. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

## భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



సిద్ధవటం ఫిబ్రవరి 07(మనం న్యూస్) : ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ సమేత సీతారాముల దేవస్థానంలో శనివారం ఘనంగా స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొని కాయ కర్పూరం సమర్పించారు. ఈ విశేషఅభిషేక కార్యక్రమానికి ఉభయదాతలుగా మేరువ ఆళ్ళయ్యగారి కోదండ రామయ్య వారి కుమారులు పెద్ద సుబ్బ నరసింహులు మరియు చిన్న సుబ్బనరసింహులు వ్యవహరించారు. ప్రతి శనివారం నిర్వహించే ఈ అభిషేక కార్యక్రమాలకు నిరంతరం ఆర్థికంగా, భౌతికంగా సహకరిస్తున్న మేరువ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తుయ్ మరియు కమిటీ సభ్యులు బోగా కుమార్, పుత్తా శ్రీనివాసులు, మేరువ ఆదినారాయణ, మేరువ కుమార్ , వర్ది రాము తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ రామ కీర్తనలు




ఒంటిమిట్ట ఫిబ్రవరి 7 (మనం న్యూస్) : శ్రీరామ సంకీర్తన సప్తాహం ఫిబ్రవరి 3వ తేదీ నుండి పదవ తేదీ వరకు పమిడి వీరయ్య చౌదరి వారి భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రకాశం బాపట్ల జిల్లాల రాజపూడి అమ్మనబ్రోలు నక్కలపాలెం తమ్మిడిపాడు ఆదిపూడి మొదలైన గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఒంటిమిట్ట కోదండ రామాలయానికి విచ్చేసి ఆలయ సమీపాన ఉన్న సాకేత నివాసం వద్ద అఖండ దీపారాధన నిర్వహించారు. వారు ప్రతి రోజు గ్రామంలోని మాడవీధులలో శ్రీరామ నామాలు పాడుతూ, సంకీర్తనలు ఆలపిస్తూ సంచరించారు. గ్రామమంతా శ్రీరామ నామా లతో మారు మ్రోగింది. నిర్విరామంగా ఏడు రోజులు పాటలు సప్తాహు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానము తరపున సహకరించిన టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల లో నిర్వహిస్తున్న నారధ నిరాజనం ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## సెనగ రైతులను తూకాల పేరుతో మోసగిస్తున్న దళారులు



ముద్దనూరు – ఫిబ్రవరి 7(మనం న్యూస్ ): మండలంలోని చిన్నదుద్యాల గ్రామంలో శనివారం సెనగ రైతులను వ్యాపారస్తులు గ్రామంలో సెనగ లు కొనుగోలు చేసి తూకాలు చేపడుతుండగా రైతులు ఈ తూకాలలో వ్యత్యాసాన్ని గమనించి కూలీలను ప్రశ్నిస్తుండగా భోజనం అనంతరం వ్యత్యాసం చూస్తాములే అని మాయ మాటలు చెబుతూ దళారులు, కూలీలు కలిసి లారీని అక్కడే వదిలేసి వెళ్లిపోయినట్లు గ్రామ రైతులు తెలిపారు. ఈ విషయంపై శనివారం స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు రైతులు పేర్కొన్నారు .

# సోమవరంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తల సమావేశం



వీరబల్లి మనం న్యూస్ , ఫిబ్రవరి 7 , కడపజిల్లా.

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మండలం లోని సోమవరం గ్రామపంచాయతీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమావేశాన్ని శనివారం తొగట పల్లె సమీపంలోని తోటలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కుటుంబ సాధికార సారధులతోపాటు వివిధ కమిటీలకు సంబంధించిన కార్యవర్గం సభ్యులు, బూత్ కన్వీనర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎ. నాగరాజు నాయుడు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. టిడిపి పార్టీ పటిష్టత తో పాటు ,పల్లెల వారిగా కార్యకర్తలు తెలియజేసిన సమస్యల పరిష్కారం పై మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు చర్చించడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు పార్టీ కోసం ఏ విధంగా పని చేయాలి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసి ఎలా అందించాలో ఆయన వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నాగసుబ్బయ్య నాయుడు, జయరామిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు రమణ నాయుడు, బూత్ కన్వీనర్ వెంకటేష్ నాయుడు, జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు,కాకర్ల వెంకటరమణనాయుడు, ఆంజనేయులు నాయుడు, వేముల సుబ్బరాయుడు, కొల్లి నాగయ్య నాయుడు, వడ్లమూడి రామ్మోహన్ నాయుడు, కొమ్ము లక్ష్మీనారాయణ నాయుడు, రాయ చక్రవర్తి నాయుడు రాయ బాలాజీ నాయుడు, మోడం లక్ష్మయ్య,ఎస్సీ సుధాకర్, నరసింహులు, వెంకటరమణ, పెద్ద సంఖ్యలో యువకులు పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలివీడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ





రాయచోటి మనం న్యూస్, ఫిబ్రవరి 7, అన్నమయ్య జిల్లా.

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ శనివారం గాలివీడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పనితీరును, శాంతిభద్రతల పరిస్థితులను ఆయన నిశితంగా పరిశీలించారు. అధికారులకు మరియు సిబ్బందికి విధి నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించిన ఎస్పీ గారు, ముఖ్యంగా కేస్ డైరీ (సీడీ) ఫైళ్ల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, ఇతర విలువైన వస్తువులను స్టేషన్ ఆవరణలో అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని, రికార్డులకు అనుగుణంగా వాటిని పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. మండల సరిహద్దుల్లో ఉన్న గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అక్రమ రవాణా లేదా ఇతర అసాంఘిక పనులకు తావు లేకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట అధునాతన డ్రోన్ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షించాలి అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెక్నాలజీని వాడుకుంటూ నేరగాళ్ల ఆటకట్టించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత కావాలని, స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు. గ్రామాల్లో చెడు నడత గల వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణంరాజు నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్) ఎం. పెద్దయ్య, గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు వివాదంలో వైసీపీ దుష్ప్రచారంలో నిజం లేదు

### మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య



ఒంటిమిట్ట ఫిబ్రవరి 7(మనం న్యూస్) తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు కలువలేదని, సి.బి.ఐ సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందని వైయస్సార్ పార్టీ అధినేత జగన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం లో ఏమాత్రం నిజం లేదనీ రాష్ట్ర కల్లు గీత కార్మిక మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు.శనివారం ఒంటిమిట్ట హరిత హోటల్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీ ఐ క్లీన్ చిట్ జగన్ రెడ్డికి ఇచ్చి ఉంటే, లేదా ఆ పార్టీ జిల్లా నాయకులకు ఉంటే మీడియా ముందు నిరూపించగలరా అని ఆయన తరపున సవాల్ విసిరారు. ఈ సవాల్ ను స్వీకరించేందుకు వైయస్సార్ పార్టీ సిద్ధంగా ఉందా? 2014 నుంచి 19 మధ్య టిడిపి ప్రభుత్వం ప్రతిరోజు నాలుగు లక్షల లీటర్ల ఆవు పాలు సేకరించే సామర్థ్యం, అలాగే 250 కోట్ల టర్న్ ఓవర్ కలిగి ఉండాలని అలాగే మూడు లక్షల కేజీల నెయ్యి ఉత్పత్తి చేయగలిగిన సామర్థం ఉన్న డైరీలకు మాత్రమే తిరుమల లడ్డు తయారీకి నెయ్యి సరఫరా చేసేందుకు అర్హులు అవుతారనే నిబంధనలను టిడిపి ప్రభుత్వం పెట్టడం జరిగింది. కాగా ఆవుపాలను ఒక్క లీటర్ కూడా సేకరించని బోలె బాబా డైరీ కి నెయ్యి సరఫరా కాంట్రాక్టు అప్పగించడమే కాకుండా 250 కోట్ల టర్న్ ఓవర్ మొత్తాన్ని 150 కోట్లకు తగ్గిస్తూ వైబి సుబ్బారెడ్డి నేతృత్వంలోని ధర్మకర్తల మండలి నిర్ణయించడం వెనుక 250 కోట్ల రూపాయల కుంభకోణం దాగి ఉండటమే ప్రధాన కారణం. పామ్ ఆయిల్ లో అనేక రసాయన మిశ్రమాలను కలిపి అందులో చేప ఆయిల్ అలాగే పేరు చెప్పలేని జంతువుల కొవ్వు కలిసిందని, సందేహించాల్సి వస్తుందంటూ సిబిఐ సిట్ చేసిన ఒక వ్యాఖ్యను పట్టుకొని వైస్సార్ పార్టీ ఊగులాడుతోంది. ప్రపంచంలో ని ధార్మిక సంస్థలలో వాటికన్ సిటీ కంటే అధిక మంది భక్తులు సందర్శకులు, అధిక మొత్తంలో భక్తులు ముడుపులు, కానుకలు తిరుమలకు, చెల్లిస్తుండడంతో, కోట్లాదిమంది కొలుస్తున్న హిందువుల పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రత పై జగన్ రెడ్డి ప్రభుత్వము ఆయన తాబేదారులు కుత్రపన్ని త ప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారు. వై వి సుబ్బారెడ్డి నిన్న చేసిన ప్రెస్ మీట్ లో కల్తీ జరిగిన విషయం వాస్తవమేనని ఒప్పుకున్న విషయం ఇందుకు ఉదాహరణ.

కాకపోతే ఈయన సుప్రీంకోర్టు మెట్టు ఎక్కి, తాను ఎక్కడ కల్తీ కేసులో ఇరుక్కుపోతును అనే భయం వైవి పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను దెబ్బతీయడం ద్వారా జగన్ రెడ్డి ప్రభుత్వం తన కుటీల బుద్ధిని చాటుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మామిళ్ళ,ఈశ్వరయ్య, మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం,శ్రీనివాసులు రెడ్డి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే: కలెక్టర్

రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 06, అన్నమయ్య జిల్లా. శుక్రవారం చిన్నమండెం మండలం లోని వండాడి గ్రామపంచాయతీలోని తూర్పు పల్లె లో నిర్వహించబడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఖఖీూ) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా.... గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ తదితర వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారో జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2025 నుండి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని



నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మొత్తం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక, విద్య, ఉద్యోగ, వివరాలను ప్రత్యేక ఆప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ సమాచారం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతోపాటు యువతకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

# మార్చి 15 లోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి – సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ కొత్త డిజైన్ పై సూచనలు

కడప, ఫిబ్రవరి 07( మనం న్యూస్ ) : జిల్లాలో పెండింగ్ లోవున్న అన్ని రకాల ఎన్ఆర్ఈజీఎస్ పనులను ఈ ఆర్థిక సవత్సరంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల పురోగతిపై ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధిలో భాగంగా.. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా ప్రత్యేకించి మార్చి 15 లోగా పూర్తి చేయాలన్నారు. 100 శాతం పూర్తి చేయగల పనులను గుర్తించి వారం రోజుల్లోగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 2059 పనులు మంజూరయ్యాయని ఇప్పటికే చాలా పనులు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పనులు మొదలు పెట్టి పురోగతిలో ఉన్న వాటిని మార్చి 15 లోపు పూర్తి చేయాలన్నారు. కంకా మొదలు పెట్టాల్సిన పనులను కూడా.. నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయగలిగితేనే మొదలు పెట్టాలన్నారు. త్వరితగతిన చేయగలిగిన గోకులం షెడ్స్, సిసి రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూ ఎం రోడ్లు, కాంపౌండ్ వాల్ మొదలైన పనులను ఎంపిక చేసుకుని 100 శాతం పూర్తి చేసేలా మొదలు పెట్టాలన్నారు. ఈ విషయంలో లక్ష్యం మేరకు పనుల పూర్తితో పాటు నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా చూడాలన్నారు. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఎంపికైన మండలాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ల నూతన నమూనాలను పవర్ పాయింట్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్.. కిచెన్ షెడ్ ఔట్ లుక్ డిజైన్ ప్రత్యేకతలను వివరించి పనులను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడి అదిశేషారెడ్డి, , పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దయ్య, ఆయా శాఖల డివిజనల్ స్థాయి ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా 'సే నో టు డ్రగ్స్ - ఎస్ టు లైఫ్' 3ఖ రన్

**మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు. – సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.**

**మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం: అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్**



రాయచోటి మనం న్యూస్, ఫిబ్రవరి 07, అన్నమయ్య జిల్లా. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ పిలుపునిచ్చారు. శనివారం మదనపల్లి సమీపంలోని మిట్స్ (వీ×యూ) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ మరియు జిల్లా పోలీస్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "సే నో టు డ్రగ్స్ ఎస్ టు లైఫ్" 3 కిలోమీటర్ల అవగాహన రన్‌ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, కుటుంబ గౌరవానికి, సమాజ భవిష్యత్తుకు తీరనినష్టం కలిగిస్తుంది. విద్యార్థులు గంజాయి వంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా, క్రీడలు, వ్యాయామం మరియు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. మీ చుట్టుపక్కల ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలైనా లేదా వాటిని విక్రయిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని తెలిపారు. మిట్స్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ నాథన్, అడ్వైజర్ డాక్టర్ తులసిరామ్ నాయుడు, పోలీసు అధికారులు పోలీస్ సిబ్బంది, అధ్యాప కులు, భారీసంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# టీడీపీ బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమం



సిద్ధవటం ఫిబ్రవరి 07 (మనం న్యూస్) : గత ప్రభుత్వ రాక్షస పాలనకు చరమగీతం పాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తీసుకున్న ఏక తత్వ నిర్ణయాలలో ఏర్పడిన సునామీలో వైఎస్ఆర్సిపి నీ మట్టికరిపించి అఖండ మెజారిటీతో ప్రభుత్వాన్ని నిర్మించిన కూటమి పార్టీలు తమకు వీక్ గా ఉన్న బూతులను ఎంచుకొని ఫేస్ 1 లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళగిరి కేంద్ర కార్యాలయంలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ ఫిబ్రవరి 2026 కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలువురు డైరెక్టర్లు చైర్మన్లు నాయకులు వీక్ బూత్ అసైన్ లీడర్లుగా ఏర్పడి వారికి కేటాయించిన బూతులలోని పరిస్థితులను గెలవాల్సిన విధివిధానాలను పార్టీకి తెలియజేయడానికి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు వీక్ బూత్ అసైన్ లీడర్గా పాల్గొనడం జరిగింది. తనకు కేటాయించిన బూతులలోని ప్రస్తుత పరిస్థితులను, కార్యకర్తల మనోభావాలను, గెలవాల్సిన విధివిధానాలను పార్టీకి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సిద్ధవటం మండల నాయకులు సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, మాజీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి , శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడిలో ఫ్రూట్ కవర్ల వినియోగంపై శిక్షణా కార్యక్రమం

సిద్ధవటం ఫిబ్రవరి 07(మనం న్యూస్)

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సిద్దవటం మండలంలోని పొన్నవోలు, జ్యోతి, మాచుపల్లి,టక్కోలు గ్రామాలలో మామిడి పంటలో పూత దశలో చేపట్టవలసిన సస్యరక్షణా చర్యలపైన రైతు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.కె,ఊటుకూరు, కడప నుండి ఉద్యాన శాస్త్రవేత్త శ్రీ మానస గారు మాట్లాడుతూ మామిడిలో పూత దశలో ఆశించే తేనె మంచు పురుగు ,తామర పురుగు ,పక్షి కన్ను తెగులు నివారణ చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయ సంచాలకులు,శ్రీ రవిచంద్ర బాబు గారు మామిడి లో ఎరువుల,నీటి యాజమాన్యం గురించి వివరిస్తూ ఫ్రూట్ కవర్ల పైన అవగాహన కలిగించారు. ఫ్రూట్ కవర్లు వాడినట్లైతే తామర పురుగు , పండు ఈగ మరియు గాలుల నుండి సమర్థవంతంగా పంటను కాపాడుకుంటూ నాణ్యమైన కాయలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి గారు మామిడిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటిస్తూ సూక్ష్మ పోషకాలైన ఆర్కా మాంగో స్పెషల్ ఏ 5 గ్రా లేదా 13:00:45 ఏ 7గ్రా + జింక్ ఏ 1.5 గ్రా + బోరాన్ ఏ 1 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ మరియు ఉద్యాన శాఖ ద్వారా 50% రాయితీ పైన ఫ్రూట్ చివర్లు అందచేస్తున్నామని తెలియచేసారు. అలాగే ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన కలిగిస్తూఒక హెక్టార్ కు 71000 రూపాయల రాయితీ అందిస్తున్నామని తెలియచేసారు. ఆసక్తి కలిగిన రైతు సోదరులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో మామిడి రైతులు,రైతు సేవ సిబ్బంది హసీనా ,శివ ప్రసాద్ మరియు ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి ధర్మ సేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయాలను కూల్చేస్తున్నా కూటమి ప్రభుత్వం



కడప /ప్రొద్దుటూరు:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయాలను కూల్చివేస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి నియోజకవర్గ పరిధిలో వారాహి అమ్మవారి ఆలయాన్ని కూల్చివేయడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. సనాతన ధర్మాన్ని రక్షిస్తామంటూ చెప్పుకునే కూటమి ప్రభుత్వం, అదే సమయంలో ఆలయాలపై దాడులు చేయడం ద్వంద్వ వైఖరిని బయటపెడుతోందని విమర్శించారు. కూల్చివేసిన వారాహి అమ్మవారి ఆలయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తన స్వంత ఖర్చుతో సుమారు ఐదు లక్షల రూపాయలతో పునర్నిర్మిస్తామని ప్రకటించారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్ల విలాస గృహాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అక్రమ నిర్మాణాల తొలగింపులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశిధర్ రెడ్డి, మండల కన్వీనర్ మార్తాల ఓబుల్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైలు ఢీ కొని ఇద్దరు వృద్ధ మహిళలు మృతి



సిద్ధవటం ఫిబ్రవరి 07(మనం న్యూస్): సిద్దవటం మండలం కనుమలోపల్లె సమీపంలోని శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని ఇద్దరు వృద్ధ మహిళలు మృతి చెందారు. వృద్ధులు కనుములోపల్లి రైల్వే ట్రాక్ వద్ద ఉండగా రైలు వచ్చి ఢీకొనడంతో వారు ఎగిరి పడ్డట్లు సమాచారం. దీంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు గుంటూరుకు బయలుదేరిన రామసముద్రం మహిళా ఉపాధ్యాయుల టీం

రామసముద్రం (మనం న్యూస్):రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలకు రామసముద్రం మండల మహిళా ఉపాధ్యాయులు శనివారం సాయంత్రం గుంటూరుకు బయలుదేరారు. మొత్తం 12 మంది మహిళా ఉపాధ్యాయులు అన్నమయ్య జిల్లా నుంచి ఎంపిక కావడం జరిగింది. వీరిలో రామసముద్రం మండలం నుంచి ఏడు మంది మహిళా ఉపాధ్యాయులకు చోటు లభించింది. డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఏ ఒక్క మ్యాచ్ లోను ఓటమి ఎరుగని జట్టు రామసముద్రం మహిళ ఉపాధ్యాయులది. గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఈనెల 8 ,9 తేదీలలో ఈ పోటీలు జరుగుతాయి. ఈ పోటీలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు ఓడి సౌకర్యం కల్పించారు. అన్నమయ్య జిల్లా నుంచి ఎంపికైన త్రో బాల్ జట్టుకు రామసముద్రం ఎస్టి యు మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి కెప్టెన్ గా వ్యవహరిస్తారు. అలాగే రామసముద్రం ఉన్నత పాఠశాల నుంచి పిడి రమాదేవి ఈ జట్టుకు ఎంపికయ్యారు. టీం మేనేజర్ గా రామసముద్రం మండలానికి చెందిన భువనేశ్వరి వ్యవహరిస్తారు ఇంతవరకు ఎంతో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి నెగ్గిన రామసముద్రం మహిళా ఉపాధ్యాయులు ఈ టీంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో కూడా అన్నమయ్య జిల్లా త్రో బాల్ టీం గెలుస్తారన్న ఆశాభావాన్ని మండల విద్యాశాఖ అధికారులు హేమలత, ఆంజనేయులు ఎస్టియు నాయకులు కడియాల మురళి, అయూబ్ ఖాన్, కుసుమ, పిడి పార్థసారథి మరియు మండల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.